


# దేశం చూపు రజతోత్సవం వైపు!

- కేసీఆరే మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నరు
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- ఎర్రబెల్లి, వినోద్, ఎమ్మెల్సీలతో కలిసి సభ ఏర్పాట్ల పరిశీలన

ఎల్కతుర్తి, ఏప్రిల్ 16 : బీఆర్ఎస్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహిస్తున్న రజతోత్సవ సభ వైపు యావత్ దేశం, కోట్లాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారని, కేసీఆర్ ఏం మాట్లాడుతారోననే ఉత్కంఠ ప్రజల్లో నెలకొందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకన్న, వాసుదేవరెడ్డి, రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రధాన వేదిక వద్ద పనుల గురించి వాకబుచేశారు.


ఎల్కతుర్తిలో సభాస్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, వాసుదేవరెడ్డి తదితరులు

### రేవంత్ సర్కార్‌పై నమ్మకం సన్నగిల్లింది..

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. కాంగ్రెస్ పాలనను చూసి తాము మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ పాలనను, నేటి పాలనను చూసి అర్థం చేసుకున్న ప్రజలు కేసీఆర్‌ను చూసేందుకు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభ సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది.

**- బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ**

### వ్యతిరేకత వస్తుందనే అనుమతి ..

బలంగా ఉన్న బీఆర్ఎస్ సభకు అడ్డంకులు కలిగిస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని గ్రహించే అనుమతి ఇచ్చారు. రాష్ట్ర ప్రజలందరి చూపు ఎల్కతుర్తి వైపే ఉంది. రాష్ట్రం తెచ్చిన నేతగా, 10 ఏండ్లు అభివృద్ధి చేసిన నాయకుడిగా కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఉన్నారు.

**-తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్సీ**



## కాంగ్రెస్‌ది అసమర్థ పాలన: జగదీశ్‌రెడ్డి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 16 : కాంగ్రెస్‌ది అసమర్థ పాలన అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో బుధవారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పాలన చంద్రబాబు కనుసన్నల్లో జరుగుతున్నదని తెలిపారు. రేవంత్‌రెడ్డికి ఢిల్లీ చుట్టూ తిరగడమే తప్ప రాష్ట్ర అభివృద్ధిపై సోయిలేదని మండిపడ్డారు. తెలంగాణ కోసం పరితపించేది కేసీఆర్ ఒక్కరేనని తెలిపారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆరే రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. 27న ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## తులం బంగారం హామీ ఏమైంది?

- అదెక్కడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు
- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 16: కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన తులం బంగారం హామీ ఏమైందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం హనుమకొండలోని 4వ డివిజన్ పరిధి యాదవ్‌నగర్‌లో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ అధ్యక్షతన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటీ సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. ఈ నెల 27 జరిగే సభను విజయవంతం చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించి లోగోను ఆవిష్కరించారు.

# ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బీఆర్ఎస్

- తెలంగాణ వాళ్లు అనే గుర్తింపు తెచ్చింది బీఆర్ఎస్సే
- జగిత్యాలలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా పుట్టినదే బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్షగా ఉండటమే దాని ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ రజతోత్సవం అంటే కేవలం గులాబీ జెండా పార్టీది కాదని, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం అంటే తెలంగాణ పండుగ అని చెప్పారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జగిత్యాల జిల్లా నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజల కోసం ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. సభలో కేసీఆర్ చెప్పే మాటలను గ్రామాల్లో వివరించాలని కోరారు. ఎల్కతుర్తి సభ కోసం రూ. 5వేలు విరాళంగా ఇచ్చిన బీడీ కార్మికులకు కవిత ధన్యవాదాలు తెలిపారు.


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత. చిత్రంలో మాజీ మంత్రి కొప్పులఈశ్వర్, ఎమ్మెల్సీ రమణ, విద్యాసాగర్‌రావు తదితరులు

### నిధులు తేవడంలో సంజయ్ విఫలం..

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఏ పార్టీలో ఉన్నాడో అర్థం కావడం లేదని కవిత అన్నారు. పార్టీ మారినప్పటి నుంచి ఇక్కడి ఎమ్మెల్యే అసెంబ్లీలో కనిపించింది లేదని, మాట్లాడింది లేదని ఎద్దేవా చేశారు. జగిత్యాలకు నిధులు తీసుకురావడంలో విఫలమ య్యాడని అన్నారు. సమావేశంలో పార్టీ జి ల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ మంత్రి రాజేశం గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఓరుగంటి రమణారావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

### భవిష్యత్తు బీఆర్ఎస్‌దే

తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష. అబద్ధపు హామీలతో మోసపూరితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను అరిగోస పెడుతున్నది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పదేండ్లు వెనక్కి పోయింది. బీఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే కార్యకర్తలు, నాయకులు సమష్టిగా ప్రభుత్వంపై ఉద్యమించాలి. పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదు.

**- కొప్పుల ఈశ్వర్, మాజీ మంత్రి**

### కాంగ్రెస్, బీజేపీని నమ్మే పరిస్థితి లేదు

కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. రానున్న రోజులన్నీ బీఆర్ఎస్ పార్టీవే. తప్పుడు హామీలతో రాష్ట్ర ప్రజలు మోసపోయారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలిచి తీరుతుంది. జగిత్యాల నియోజకవర్గంలో ప్రజల్లో దృఢవిశ్వాసం కల్పించేందుకు ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేయాలి.

**- ఎల్ రమణ, ఎమ్మెల్సీ**



## లండన్‌లో 'చలో వరంగల్ ' పోస్టర్ ఆవిష్కరణ

కుంటాల, ఏప్రిల్ 16 : బీఆర్ఎస్ రజతోత్సవ సభ 'చలో వరంగల్' పోస్టర్‌ను బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో లండన్ బ్రిడ్జి వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్‌రెడ్డి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐలు ఈ వేడుకల్లో పాల్గొంటున్నారని, రానున్న రోజుల్లో లండన్‌లో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షుడు సత్యమూర్తి చిలుముల, కార్యదర్శి రవిప్రదీప్ పులుసు, అడ్వైజరీ వైస్ చైర్మన్ గణేశ్ కుప్పాల, సభ్యులు పవన్ కల్యాణ్, అజయ్‌రావు గండ్ర పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గుండెలదిరేలా తరలిరావాలి : గండ్ర

కృష్ణకాలనీ, ఏప్రిల్ 16 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కాంగ్రెస్ గుండెలదిరేలా తరలిరావాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 11, 12, 13, 14 వార్డుల్లోని కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం కాసింపల్లిలో 200 బైకులతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో గండ్ర పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో తాను రూ.30 కోట్ల నిధులకు ఒకటే శిలాఫలకం వేస్తే, ఆ నిధులకే ప్రస్తుత ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలకు ఒక్కొక్క శిలాఫలకాన్ని వేశారని విమర్శించారు. 27న ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు ప్రతి వార్డు నుంచి 250 మందిని తరలించాలని కోరారు.


జనగామలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభపై కొత్త పాట సీడీని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## కేసీఆరేతోనే 'దేవాదుల' అభివృద్ధి: పల్లా

వేలేరు, ఏప్రిల్ 16: దేవాదుల ప్రాజెక్ట్‌కు 2014లో తెలంగాణ ప్రభుత్వంలో రూ. 8వేల కోట్లు కేటాయించి అభివృద్ధి చేసింది మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి శూన్యమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం సోడాషపల్లిలో మాజీ ఎమ్మెలే డాక్టర్ రాజయ్య అధ్యక్షతన వేలేరు, చిల్పూరు, ధర్మసాగర్ మండలాల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 2004 నుంచి కడియం శ్రీహరి ఎమ్మెల్యేగానే గెలవలేదని, అభివృద్ధి ఎలా చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో దేవాదుల ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి వదిలేస్తే డాక్టర్ రాజయ్య దేవాదుల ప్రాజెక్ట్ వద్ద పిండాలు పెట్టి నిరసన తెలిపిన విషయం మర్చిపోయారా అని విమర్శించారు. పలు పార్టీలకు చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సభపై రూపొందించిన పాటల సీడీని పల్లా ఆవిష్కరించారు.

## రజతోత్సవ సభను జయప్రదం చేయండి

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కోలేటి పిలుపు



హైదరాబాద్, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): వరంగల్‌లో ఈ నెల 27న తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేసే ఏకైక నేత కేసీఆర్ సంకల్పానికి చేయూతనివ్వాలని బుధవారం ఓ ప్రకటనలో కోరారు.

# అడవిని పునరుద్ధరిస్తరా? జైలుకెళ్తరా?

మొదటిపేజీ తరువాయి...

న్యాయవాది దామా శేషాద్రినాయుడు, పీ మోహిత్‌రావు, కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇంప్లీడ్ పిటిషన్ ద్వారా సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ పర్యావరణానికి హాని కలిగించడం, అడవులను ధ్వంసం చేయడంపై ఘాటుగా స్పందించారు. 'మా ఆదేశాల మేరకు కేంద్ర సాధికార కమిటీ ఆ ప్రదేశాన్ని సందర్శించి ఒక నివేదికను సమర్పించింది. ఆ నివేదికపై స్పందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు వారాల సమయమిస్తున్నాం. ఈలోగా తెలంగాణ వన్యప్రాణి సంరక్షకుడు ఆ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి వన్యప్రాణులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నాం. చెట్ల పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలి' అని ఆదేశించారు. 'వంద ఎకరాల్లో పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటారా.. లేక జైలుకు వెళ్తారా? మీరు స్పందించకపోతే ఒక ఆరు నెలల్లో తాత్కాలిక జైలును అక్కడే నిర్మింపజేస్తాం. మంచి చెరువు కూడా అక్కడ ఉంది. దాని పక్కనే జైలు ఉంటుంది. అందులోనే అధికారులందరినీ ఉంచుతాం. మా ఆదేశాలు పాటించకపోతే సీఎస్ వ్యక్తిగతంగా బాధ్యులవుతారు' అని హెచ్చరించారు. తాము తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు అక్కడ యథాతథ స్థితిని కొనసాగించాలని అంటూ కేసును వచ్చే నెల 15కు వాయిదా వేశారు.

### సమర్థించుకునేందుకు ప్రయత్నించవద్దు..

జస్టిస్ గవాయ్ మాట్లాడుతున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ జోక్యం చేసుకుంటూ అక్కడ కొన్ని అనుమతి ఉన్న చెట్లనే నరికివేశారని, దీనికి వాల్టా వంటి చట్టంతో పనిలేదని చెప్పారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. 1996 డిసెంబర్ 12న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే ఇలాంటి కేసుల్లో ప్రామాణికమని చెప్పారు. అనుమతులున్న చెట్లనే నరికివేశామంటూ రాష్ట్ర ప్రభుత్వం తన చర్యలను సమర్థించుకునే ప్రయత్నం చేయవద్దని అన్నారు. తాము కంచగచ్చిబౌలిలోని భూముల యాజమాన్య హక్కుల గురించి ఇక్కడ చర్చించడంలేదని, 1996 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా అక్కడ జరిగిన చెట్ల నరికివేత, వన్యప్రాణులకు జరుగుతున్న హాని గురించే మాట్లాడుతున్నామని చెప్పారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా చెట్ల నరికివేతకు అనుమతులు ఇచ్చి ఉంటే.. అలాంటి అనుమతులు సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నాయా.. లేదా అన్నది చూస్తామని అన్నారు. అధికారులు లేదా మంత్రుల వివరణలను తాము పట్టించుకోబోమని, 1996లో జారీ చేసిన ఆదేశాలను ఎలా ఉల్లంఘించారో వివరించాలని స్పష్టంచేశారు. తమ ప్రాథమిక ఆందోళన పర్యావరణ పరిరక్షణ, దానికి జరిగిన హాని గురించి మాత్రమేనని, 1996 నాటి తమ తీర్పులోని అంశాలకు విరుద్ధంగా చేపట్టిన ఎటువంటి చర్యనూ తాము సహించబోమని తేల్చిచెప్పారు.

### ఒక్క చెట్టు కూడా కొట్టవద్దని చెప్పగలం

'మీరు పెద్ద ఎత్తున చెట్లను కొట్టివేస్తున్నపుడు అక్కడ ఉన్న వ్యన్యప్రాణులు ఆవాసం కోసం పరుగులు పెట్టాయి. ఈ నేపథ్యంలోనే వాటిని వీధి కుక్కలు తరిమాయి. కొన్ని జంతువులు చనిపోయాయి కూడా. వీటిని చూసినపుడు మాకు ఆందోళన కలిగింది. అవసరం అనుకుంటే.. ఆ వంద ఎకరాల్లోనే కాదు.. అక్కడున్న సుమారు 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టవద్దని ఆదేశాలు ఇవ్వగలం' అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వం సుబాబుల్ వంటి చెట్లతోపాటుకొన్ని పొదలను నరికివేయడానికి సంబంధించి సొంత మినహాయింపులు ఇచ్చుకున్నదని అభిషేక్ సింఘ్వీ చెప్పగా.. 1996 డిసెంబర్ 12 తీర్పునకు మీకు మీరు మినహాయింపులు ఇచ్చుకోవడమేంటి.. అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

### కఠిన శిక్షలు విధించాలా..?

'మీ ప్రధానకార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకోకుండా ఆమెను కాపాడుకోవాలనుకుంటే, ఆ వంద ఎకరాల్లో పునరుద్ధరణ చర్యలు ఏ విధంగా చేపడతారో ఓ ప్రణాళికను రూపొందించండి. లేదా మీ అధికారులు ఎంతమంది తాత్కాలిక జైలుకు వెళతారో తెలియదు' అని జస్టిస్ గవాయ్ హెచ్చరించారు. జరిగిన నష్టాన్ని ఎలా పూడుస్తారన్నది రాష్ట్రప్రభుత్వ అధికారులు చెప్పాలని అన్నారు. అక్కడ వన్యప్రాణులను రక్షించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తదుపరి విచారణ సమయంలో వన్యప్రాణుల సంరక్షకుడు చెప్పాలని పేర్కొన్నారు. ముంబై, చెన్నై, జైపూర్ నగరాల్లోలాగా హైదరాబాద్‌లో కూడా గ్రీన్ లంగ్స్ ఉండాలని వ్యాఖ్యానించారు. పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

### ముంబైలో రెండు దశాబ్దాలు

ముంబైలో సెక్రటేరియట్, మెట్రో నిర్మాణాల అనుమతులకు సంబంధించిన కేసు సుమారు రెండు దశాబ్దాలపాటు కొనసాగిందని జస్టిస్ గవాయ్ చెప్పారు. ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూమి అన్నది ముఖ్యం కాదని, చెట్లు ఉన్నాయా.. వన్యప్రాణులు ఉన్నాయా అన్నది ముఖ్యమని అన్నారు. ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి పనులను తామేమీ అడ్డుకోవడంలేదని, కానీ, చట్టాలను గౌరవించి అన్ని రకాల అనుమతులు తీసుకున్నారా.. లేదా అన్నది ముఖ్యమని చెప్పారు. చార్‌ధామ్ యాత్ర.. యుద్ధక్షేత్రాలకు వెళ్లే రోడ్లకు సంబంధించి కూడా కేంద్ర ప్రభుత్వం, సంబంధిత ప్రభుత్వాలు, శాఖలు ఏండ్లకు ఏండ్లు అనుమతుల కోసం పోరాడాల్సి వచ్చిందని గుర్తు చేశారు.

### ఏఐతో ఏనుగులున్నట్టు ప్రచారం: సింఘ్వీ

కంచ గచ్చిబౌలి భూములు రాష్ట్ర ప్రభుత్వానికే చెందినవని, అయినప్పటికీ సుప్రీంకోర్టు గత విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు అక్కడ అన్ని రకాల పనులను నిలిపివేశారని అభిషేక్ సింఘ్వీ చెప్పారు. 263 పేజీలతో కూడిన సుదీర్ఘ అఫిడవిట్‌ను ఆయన న్యాయస్థానం ముందుంచారు. 2004 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆ భూముల కోసం న్యాయ పోరాటం చేస్తున్నదని, 2024లో న్యాయస్థానం ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతాయని ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఏఐతో అక్కడ ఏనుగులు కూడా ఉన్నట్టు ప్రచారం చేశారని, అక్కడ ఉన్నదానికన్నా ఎక్కువ అబద్ధాలను ప్రచారం చేశారని, అవాస్తవ విషయాలతో వీడియోలను సర్క్యులేట్ చేశారని చెప్పారు. వాల్టా చట్టం పరిధిలో ఉన్న మినహాయింపులకు లోబడే ప్రభుత్వం చెట్లను కొట్టివేసిందని పేర్కొన్నారు. అక్కడ సుబాబుల్ చెట్లు, చిన్నచిన్న పొదలతో ఉన్న చెట్లు మాత్రమే ఉన్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చూసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ప్రణాళికను రూపొందించి కోర్టుకు చెప్తామని తెలిపారు.

### సీఎస్ అఫిడవిట్ చూస్తే ఆశ్చర్యంగా ఉంది: నిరంజన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఇచ్చిన అఫిడవిట్ చూస్తే ఆశ్చర్యంగా ఉన్నదని సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి చెప్పారు. ప్రభుత్వం అక్కడ ఉన్న చెట్లను తొలగించేందుకు ఎలాంటి అనుమతులు తీసుకోకముందే భూమిని తనఖా పెట్టి పదివేల కోట్ల రూపాయలను తెచ్చుకున్నదని అన్నారు. సీఎస్ ఇచ్చిన అఫిడవిట్ సమగ్రంగా లేదన్నారు. ఇప్పుడు వేసవి కాలం వచ్చిందని అక్కడ ఉన్న వన్యప్రాణుల రక్షణ చాలా ముఖ్యమని చెప్పారు. ఇక్కడ ఉన్న అడవిని కాపాడేందుకు ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్న చెట్లను కొట్టేసి పర్యావరణ హితమైన ఐటీపార్కు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్తున్నదని, ఇది సరైన పద్ధతి కాదన్నారు.

### చట్టాన్ని ఉల్లంఘించారు: అమికస్ క్యూరీ

కంచ గచ్చిబౌలి భూముల్లో చట్టం ఉల్లంఘన జరిగినట్టు కనిపిస్తున్నదని అమికస్ క్యూరీ పరమేశ్వర్ కోర్టు దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్వీయ అనుమతులు తీసుకోవడం 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధమని చెప్పారు. ఇదంతా ఒకెత్తయితే.. అసలు ఎలాంటి అనుమతులు తీసుకోకముందే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత మౌలిక సదుపాయాల సంస్థ ఈ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లను సమీకరించిందని చెప్పారు. ఈ విషయాలన్నింటినీ కేంద్ర సాధికార కమిటీ తన నివేదికలో పేర్కొన్నదని తెలిపారు.

### ముందస్తు అనుమతులు తీసుకోలేదు

రాష్ట్ర ప్రభుత్వం కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల తొలగించడానికి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోలేదని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మహతా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులకు, మెట్రో వంటి ప్రాజెక్టులు చేపట్టే సందర్భంగా కూడా చెట్ల తొలగింపు అంశంలో కచ్చితంగా అనుమతులు తీసుకోవాల్సిందేనని, ఎవ్వరికీ మినహాయింపులు ఉండవని అన్నారు. ఐటీ పార్కు పేరుతో తెలంగాణ ప్రభుత్వం పనులు చేపట్టిందని, ఇక్కడ అనుమతులను తీసుకోలేదని స్పష్టం చేశారు.

### డజన్ల బుల్డోజర్లతో సెలవు రోజుల్లో చదును చేస్తారా..?

**కంచ** గచ్చిబౌలిలోని వంద ఎకరాల భూమిలో వరుసగా మూడు రోజులు సెలవులు ఉన్నపుడు డజన్ల కొద్దీ బుల్డోజర్లను మోహరించి చెట్లను ఎందుకు తొలగించారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. చెట్లను కొట్టివేయడంతో అక్కడ ఎంతోకాలంగా ఉంటున్న పక్షులు, వన్యప్రాణుల పరిస్థితి ఏమవ్వాలని ప్రశ్నించారు. జంతుజాలం నివాసాలను కోల్పోయి జనావాసాల్లోకి వచ్చాయని, కొన్నింటిని వీధి కుక్కలు కొరికి చంపాయని, వాటి ఫొటోలను తాను కూడా చూశానని చెప్పారు. అలా జరగడం బాధకరమని అన్నారు. ప్రైవేటు అడవులైనా కచ్చితంగా అనుమతులు తీసుకునే చెట్లను నరికివేస్తారని, అలాంటిది ప్రభుత్వ భూముల్లో ఉన్న జీవజాలంపైకి రాత్రికి రాత్రి బుల్డోజర్లతో వెళ్లాల్సినంత అత్యవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు


**రికవరీ ఆఫీసర్-I/II కార్యాలయం**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ హైదరాబాద్ (DRT 2)**
**1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, ఆబిడ్స్, హైదరాబాద్ - 500 001.**

**డిమాండ్ నోటీస్**
**రికవరీ ఆఫ్ డెట్స్ & బ్యాంక్‌రప్టసీ యాక్ట్, 1993 లోని సెక్షన్స్ 25 నుండి 28 మరియు ఆదాయ పన్ను చట్టం, 1961కి రెండవ షెడ్యూల్‌లో రూల్ 2 క్రింద నోటీస్**

**RC/64/2024** **08-04-2025**

కెనరా బ్యాంక్
వర్సెస్
వాయుపుత్ర ఇండస్ట్రీస్

**దిగువ వారికి,**
**(CD 1) వాయుపుత్ర ఇండస్ట్రీస్,** ప్లాట్ నెం.95, గ్రౌండ్ ఫ్లోర్, శాంతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, యాజమాన్యం ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని యజమాని శ్రీ కె.దశరథం.

**OA/618/2021**లో ప్రిసైడింగ్ ఆఫీసర్, **డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (DRT 2)** వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులకు అనుగుణంగా జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం మీరు (ఉమ్మడిగా మరియు విడివిడిగా /పూర్తిగా/ పరిమితంగా) **రూ. 39,15,354.99 (ముప్పై తొమ్మిది లక్షల పదిహేను వేల మూడు వందల యాభై నాలుగు రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు రాబట్టుకొను వరకు 12.11.2021 నుండి వర్తింపుతో సంవత్సరానికి సింపుల్ ఇంటరెస్ట్ 7.50% వంతున పెండెంటిలైట్ మరియు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలు **రూ. 90,914/- (తొంభై వేల తొమ్మిది వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)** బకాయి ఉన్నారని తెలియజేయడమైనది.

**2.** నోటీస్ స్వీకరణ తేదీ నుండి 15 రోజులలోగా పై మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఇందుమూలముగా మిమ్మల్ని ఆదేశించడమైనది, లేనిచో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 మరియు దాని క్రింద రూల్స్ ప్రకారం రికవరీ చేయబడును.

**3.** తదుపరి విచారణ తేదీన లేదా ఆలోగా మీ అసెట్స్ వివరాలు అఫిడవిట్‌పై తెలియజేయాల్సిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది.

**4.** తదుపరి ప్రొసీడింగ్స్ కొరకు **06-05-2025న ఉ॥ 10.30 గం.కు** దిగువ సంతకందారు సమక్షంలో హాజరు కావలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది.

**5.** పైన తెలిపిన మొత్తాలకు అదనంగా, మీరు దిగువ వాటిని చెల్లించుటకు బాధ్యులగుదురు:
(a) సర్టిఫికెట్/అమలు ప్రొసీడింగ్స్ యొక్క ఈ నోటీస్ తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించదగు సదరు వడ్డీలు, (b) ఈ నోటీస్ సర్వీస్‌కు మరియు వారంట్స్ మరియు ఇతర ప్రక్రియలు మరియు అన్ని ఇతర ప్రొసీడింగ్స్‌కు సంబంధించి అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులను బకాయి మొత్తాలలో వసూలు చేసుకోబడును. **08/04/2025** తేదీన నాచే సదరు ట్రిబ్యునల్ ముద్రవేయబడి ఇవ్వబడినది.

**సం/- రికవరీ ఆఫీసర్,**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ హైదరాబాద్ (DRT 2)**